తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

4 డిసెంబర్ 2025



Follow :

# హైదరాబాద్ ఇక మహా నగరం



## 27 లోకల్ బాడీలు జీహెచ్ఎంసీలో విలీనం - గెజిట్ జారీ

- 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు గ్రేటర్‌లో కలిపివేత
- డిసెంబరు 2 నుంచే అధికారిక అమలు.. గవర్నర్ ఆమోదంతో మూడు ఆర్డినెన్సులు
- ఇక ఈ ప్రాంతమంతా 'తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్'
- జీహెచ్ఎంసీ చట్టం-1955కి సవరణలు.. మున్సిపాలిటీల చట్టం-2019 నుంచి తొలగింపు
- రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఏకీకృత పాలన
- గెజిట్ నోటిఫికేషన్‌తో చారిత్రక విస్తరణకు అధికారిక ముద్ర

హైదరాబాద్, డిసెంబరు 3 (జనంసాక్షి) : తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను నిజమైన మహానగరంగా మార్చే చారిత్రక నిర్ణయం అధికారికంగా అమల్లోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపలా-బయటా ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉత్తర్వులు డిసెంబరు 2 నుంచే అమల్లోకి వచ్చాయి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ సంయుక్తంగా సంతకం చేసిన జీవోలో ఈ విలీన ప్రక్రియను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ చట్టం-1955కి సవరణలు, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019లోని షెడ్యూల్ నుంచి 27 లోకల్ బాడీలను తొలగించడం జరిగింది. వెంటనే వాటిని జీహెచ్ఎంసీ చట్టంలోని 'సిటీ' నిర్వచనంలో చేర్చారు.

విలీనమైన 27 లోకల్ బాడీల్లో బదంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, మేడిపల్లి, జిల్లేడుగూడ, మన్సూరాబాద్, బడంగ్‌పేట, మోతకొండ, ఇబ్రహీంపట్నం, పెద్దాంబర్‌పేట, జిల్లేడుగూడ, దుండిగల్, నార్సాపూర్, తుక్కపూర్, షంషాబాద్, అమీర్‌పేట్, గడ్డిఅన్నారం, నాగరం, పోచంపల్లి, గాట్కేసర్, శంకర్‌పల్లి, తుర్కయామ్‌జల్ మున్సిపాలిటీలతో పాటు బోడుప్పల్, దుండిగల్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట, మల్కాజ్‌గిరి, మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి.

ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ భౌగోళిక పరిధి ప్రస్తుతం 650 చ.కి.మీ నుంచి 1,942.73 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. కంటోన్మెంట్ ప్రాంతం (10.17 చ.కి.మీ) మినహాయిస్తే మిగతా మొత్తం ప్రాంతం ఇకపై అధికారికంగా 'తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ సిటీ ఆఫ్ తెలంగాణ'గా పిలువబడుతుంది. జనాభా 1.65 కోట్లకు చేరింది. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీనే ఈ విస్తరణ. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సోమవారం మూడు ఆర్డినెన్సులకు ఆమోద ముద్ర వేయడంతో వరుసగా మూడు ఆర్డినెన్సులు జారీ అయ్యాయి. దీంతో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని ఈ పట్టణాలన్నీ ఒకే పాలనా వ్యవస్థ కిందకు వచ్చేశాయి.

ఈ విలీనంతో పన్నుల వసూళ్లు, మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలు ఇక ఒకే చోట నుంచి పరిష్కారం అవుతాయి. అభివృద్ధి ఏకరీతిగా సాగే అవకాశం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గెజిట్ నోటిఫికేషన్ ప్రచురణకు ప్రింటింగ్ అండ్ స్టేషనరీ శాఖకకు ఆదేశాలు జారీ అయ్యాయి.



# మాజీ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఆశయాలు గొప్పవి : అఫ్జల్ ఖాన్




శామీర్ పేట్ (జనంసాక్షి) : రాజేంద్ర ప్రసాద్ ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని అఫ్జల్ ఖాన్ పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ మొదటి రాష్ట్ర పతి రాజేంద్ర ప్రసాద్ 141వ జయంతి వేడుకలు శామీర్ పేట్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. దర్జీ వృత్తిలో ఉండి అంచెలంచె లుగా ఎదిగి, న్యాయవాదిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి, దేశం మొదటి రాష్ట్ర పతి గా భారతావనికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తోపాటు ఉపాధ్యా యులు, నాయకులు పి నర్సింహా రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, బుర్క వెంకటేష్, మల్లేష్, మహేష్, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు




మల్కాజిగిరి డిసెంబర్ 3 (జనంసాక్షి) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేరెడ్ మెట్ లోని హెలెన్ కిల్లర్ కళాశాలలో బధిర విద్యార్థుల తోపాటు మానసిక వికలాంగుల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెలెన్ కెల్లర్స్ అధినేత ఉమర్ ఖాన్ హాజరయ్యారు.పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు అన్ని రంగాల్లో సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో సంపూర్ణ భాగస్వామ్యం కావాలని వారి హక్కులు అవకాశాలు గౌరవం పొందేలా కృషి చేయడమే ఈ దివ్యాంగుల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. క్రీడలు సైన్స్ సాంకేతిక రంగాల్లో అద్భుతమైనటువంటి విజయాలను సాధించి అందరికి స్ఫూర్తివిస్తూ ప్రపంచాన్ని భిన్నమైన కోణం నుంచి చూస్తూ విజయాలను సాధిస్తున్నటువంటి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ముగం,అంజయ్య,శశిధర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై ఎక్సైజ్ కేసులు నమోదు

- మొత్తం 271 బాటిళ్లు(120 లీటర్లు) స్వాధీనం
- కారులో మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు.

శంకర్ పల్లి డిసెంబర్ 03 (జనంసాక్షి) : శంకర్పల్లి నుంచి మహాలింగాపురం వైపు కారులో మద్యం తరలిస్తున్న వ్యక్తిని శంకర్పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అతనిని విచారించగా ఇంద్రకరణ్ గ్రామానికి చెందినమల్లేశం(37)గా గుర్తించారు.అతని వద్ద నుంచి 100 లీటర్ల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మద్యాన్ని కారుని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. మద్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు. మండలంలోని మహాలింగా పురం గ్రామానికి చెందిన చేకూర్త హర్షవర్ధన్ రెడ్డి (24) అనే వ్యక్తి తన ఇంట్లో 20 లీటర్ల విలువగల మధ్యన్ని నిల్వ ఉంచాడు పక్కా సమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం యువకుడు పై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.

బొంరాస్ పేట,డిసెంబర్ 3 (జనం సాక్షి): మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలోని రైతులు సాగు చేసిన వరి కంది పంటలను వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, పంటలను సాగు చేసి లాభాలు అర్జించేలా కార్యచరణ రూపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్టు భారతి, మండల వ్యవసాయ అధికారి పాలప్ప, ఏఈవో స్వాతి ,రైతులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణం..కమనీయం





- రాంపూర్‌లో కన్నులపండువగా స్వామి వారి కల్యాణం
- ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**తలకొండపల్లి నవంబర్ 03(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో స్వయంభువు గా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా వేదపండితుల మంత్రోచ్చారణల అధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలను ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల శరణ్య పవన్ కుమార్ రెడ్డి పుణ్య దంపతులు సమర్పించారు. అలాగే శ్రీదేవి,భూదేవి మాతలకు కిలో వెండి ఆభరణాలతో అమ్మ వార్లకు కీరిటాలు,అస్త్రాలు సమర్పించిన గ్రామ మాజీ సర్పంచ్ తౌడోజు చంద్రకళ శ్రీనివాస చారి పుణ్య దంపతులు. స్వామి వారి కళ్యాణాన్ని జరిపించి,కనులారా వీక్షించి ప్రజలంతా తరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దేవుని వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయని, స్వామివారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖశాంతు లతో జీవించాలని స్వామివారిని కోరుకున్నానని తెలిపారు. కార్య క్రమంలో ఈవో స్నేహలత,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పేట గీతా నరసింహ,మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,ఆలయ కమిటీ డైరెక్టర్లు తిక్కల యాదయ్య,స్వామి గౌడ్, జంగయ్య, అమృత, నాయకులు కాకి కృష్ణ,చిన్న హరి మోహన్ రెడ్డి,శ్రవణ్ కుమార్ రెడ్డి, జంగారెడ్డి, తిక్కల శివ, తిక్కల కృష్ణ, కాకి లక్ష్మయ్య, సైదులు, జంగిలి, కాకి శివ,తదితరులు పాల్గొన్నారు.

# పాలబాయితండా నూతన సర్పంచ్‌గా సరోజినీబాయి ఏకగ్రీవం

- సర్పంచు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**బొంరాస్‌పేట,(జనంసాక్షి):** మండల పరిధిలోని పాలబాయి, తండా అనంతపూర్, సిత్యా నాయక్ తండాలను ప్రభుత్వము నూతన గ్రామపంచాయతీగా పాలబాయి తండాను ఏర్పాటు చేసింది. ఎన్నికల కమిషన్ సర్పంచ్, వార్డు స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో నూతన గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. చిన్న గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో అందరూ ఏకమై ఏకాభిప్రాయంతో నూతన సర్పంచ్ గా డెగవత్ సరోజినీ బాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు సభ్యులు గా శిరీష ఠాకూర్,కేతావత్ సునీత,కాట్రావత్ దేవిబాయి, కేతావత్ రమేష్ నాయక్, ఆంగోతు రాములు,జ్యోతి,డేగవత్ పద్మ, మహదేవ్ సింగ్ మొత్తం 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. దీంతో బుధవారము గ్రామస్తులు అందరూ నూతన సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా. పాలబాయితండా నూతన గ్రామపంచాయతీలో నూతన సర్పంచిగా ఏకగ్రీవం కావడం సంతోషకరంగా ఉందని, ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..

**-సరోజినీ బాయి పాలబాయితండా సర్పంచ్**

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కనకమామిడి



**మొయినాబాద్ డిసెంబర్ 03 (జనంసాక్షి) :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో కనకమామిడి అయ్యప్ప దేవాలయ ప్రాంగణం మారుమోగింది. బుధవారం మండల పరిధిలోని కనకమామిడి అయ్యప్ప గుట్టపై అయ్యప్ప మహాపడి పూజను గురుస్వాములు రఘునందన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వేణు గురుస్వాములు కలిసి అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. 40రోజుల పాటు మాల ధరించి కనకమామిడి నుంచి పాదయాత్రగా 120 మంది కనకమామిడి, సురంగల్, శంషాబాద్, షాబాద్ మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు పాదయాత్రగా బయలుదేరారు. తిరిగి వచ్చిన అనంతరం బుధవారం అయ్యప్ప మహాపడి పూజను పెద్ద ఎత్తున నిర్వహించారు. దీంతో అయ్యప్ప దేవాలయ సన్నిధాన ప్రాంగణం అయ్యప్ప స్వాములతో పాటు భక్తులతో కిటకిటలాడింది. అయ్యప్ప స్వామి మహాపడి పూజ విధానాన్ని రఘునందన్ రెడ్డి గురుస్వామితో పాటు సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వేణు గురుస్వాములు కలిసి 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. దీంతో అయ్యప్ప స్వామి పూజ కన్నుల పండుగగా జరిగింది. విచ్చేసిన భక్తులందరికి స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# కరణ్ కోట్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్ కుమార్‌కు శుభకాంక్షలు.

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం అప్పు

**తాండూరు డిసెంబర్ 3(జనంసాక్షి) :** ఎమ్మెల్యే బుయ్యనిమనోహార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు గాను గ్రామానికి చెందిన పెద్దలు రాజ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి కి బహుమతిగా ఇచ్చిన గ్రామ పెద్దలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం అప్పు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం అప్పు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు, నర్సిములు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అంకిత్ అనురాగ్, యువజన విభాగం కార్యదర్శి నారా లోకేష్, రాము, తదితరులు ఉన్నారు.



# డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి వేడుకలు

**కొడంగల్, డిసెంబర్ 03 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి. నరేష్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జీవిత విశేషాలు, దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన యొక్క క్రమశిక్షణ, నిజాయితీ, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన పాత్రను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తాం...



**దోమ డిసెంబర్ 03 జనం సాక్షి :** దోమ మండలం పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామం లో మూడో వార్డు మెంబర్ గా ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆ గ్రామ మూడో వార్డు అభ్యర్థి సాలెటి అనురాధ విజయ్ కుమార్ కోరారు. బుధవారం దోమ మండలంలోని మోత్కూర్ గ్రామంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా సాలేటి అనురాధ మాట్లాడుతూ ఖమ్మం నాచారం మూడో వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సాలెటి అనురాధ విజయ్ కుమార్ తెలియజేశారు. గతంలో కూడా సాలేటి కుటుంబం నుండి సాలేటి వెంకట్ వార్డు మెంబర్ అభ్యర్థిగా గెలిచి ఆ వార్డు ప్రజలకు మంచి పనులు చేశారు.

# ఘనంగా దత్త పూర్ణిమ ఉత్సవాలు ప్రారంభం



**మొయినాబాద్ డిసెంబర్ 03 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కనకమామిడి దత్తాత్రేయ ఆలయంలో దత్త పూర్ణిమ ఉత్సవాలు మొదటి రోజు బుధవారం ఉపవాసములతో గురుదత్తకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలతో, పూలమాలలతో అలంకరించి ఉపవాసం ఉన్న స్వాములు పూజారిచే పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం సమర్పించారు. రెండవ రోజు గురువారం ఉదయం అభిషేక అలంకరణతో ప్రారంభం అవుతుందని ఆలయ నిర్వహకులు, పూజారులు పేర్కొన్నారు. అందరు పాల్గొని సద్గురు వారణాసి రామయ్య మందిరంలో దత్తపూర్ణిమ ఉత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారి దర్శనంతో తీర్థప్రసాదం, అన్నదానం స్వీకరించాలని కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**బొంరాస్‌పేట, నవంబర్ 3(జనం సాక్షి):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం దివ్యాంగ చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిదిగా హాజరైన ఎంఈఓ హరిలాల్, ఫిజియోథెరపీ డాక్టర్ నవనీత గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి ,సిఅర్పి ప్రత్యేక ఉపాధ్యాయులు గంగాధర్ రావు,ఐఆర్పి వేణుగోపాల్ ఉన్నారు.

# గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

### నందివనపర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తెల్గమల్ల రవి



**యాచారం,డిసెంబర్ 3(జనం సాక్షి)** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామపంచాయతీ నుండి స్థానిక సంస్థల ఎలక్షన్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నానని తేల్గమల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి తోడ్పడుదాం అంటూ గ్రామంలో తన ప్రచారం ను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామం లోని లోని యువకులు, మహిళలు, పెద్దలు ,ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# విద్యార్థులే రేపటి వ్యవసాయ శాస్త్రవేత్తలు

## ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, డిసెంబర్3(జనం సాక్షి) :** నేటి పాఠశాల విద్యార్థులే- రేపటి వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్న నినాదంతో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన పెంపొందించడం, భవిష్యత్తులో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో వృత్తులు ఎంచుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. పాఠశాలల్లో జీవశాస్త్రంతో పాటు వ్యవసాయం%-%ఆహార శాస్త్రాలకు ఒక ప్రత్యేక సబ్జెక్టు ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. తదుపరి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన విభిన్న విభాగాల ఎడ్యుకేషనల్ స్టాళ్లను సందర్శించారు. వర్మీ కంపోస్ట్, బిందు సేద్యం, కీటక-తెగులు నిర్వహణ, వ్యవసాయ టూరిజం, మార్కెటింగ్ ఇంటలిజెన్స్, నాణ్యమైన విత్తనాలు, టిష్యూ కల్చర్, మైక్రోప్రోపగేషన్, జీవన ఎరువులు, బయోగ్యాస్ యూనిట్, హైడ్రోపోనిక్స్, మష్రూమ్ కల్చర్, భూసార పరీక్ష వంటి అంశాలపై నమూనాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. విద్యాసాగర్, డీన్ డా. ఝాన్సీరాణి, డా. ఈశ్వరి, అసోసియేట్ డీన్ డా. గోవర్ధన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు రాజేంద్రనగర్ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓయూలో విద్యార్థుల ఆందోళన

**ఓయూ డిసెంబర్ 03 ( జనం సాక్షి ):** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు హాస్టల్ లో కనీస మౌలిక వసతులు కల్పించలేదని, నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. తమ విన్నపాలను పట్టించుకోలేదని, కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మణికొండలో నేడు శ్రీ అయ్యప్ప స్వామి 18 కలశ మహా పడిపూజ



**రాజేంద్రనగర్,డిసెంబర్ 3(జనం సాక్షి) :** అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని కుందన్నగర్ కాలనీ, రోడ్ నెం.13లో ఉన్న ఐడియల్ ఇన్వెస్టా వద్ద నేడు గురువారం ఉదయం 9:00 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి 18 కలశ మహా పడిపూజ వైభవంగా జరగనుందని భక్తులను ఆహ్వానిస్తూ ఐడియల్ బిల్డర్స్ వ్యవస్థాపకులు సురేష్ కుమార్ తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని మల్లికార్జున గురుస్వామి, తిరుపతిరావు గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి(18వ పడి) ప్రత్యేక పూజావిధానాలతో నిర్వహించనున్నారని ఆయన అన్నారు. అలాగే సాయంత్రం 6:00 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. అయ్యప్పలు, అయ్యప్ప భక్తులు విచ్చేసి స్వామివారి కటాక్షం పొందాలని సురేష్ కోరారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలను రాజకీయ లాభం కోసం వక్రీకరిస్తున్నారు : వజ్రేష్ యాదవ్ విమర్శ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) డిసెంబర్ 03 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు కావాలనే వక్రీకరించి ప్రజల్లో అపార్థాలు రేపేందుకు ప్రయత్నిస్తున్నారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని బీజేపీ ఉద్దేశపూర్వకంగా మలుపుతిప్పిందని, హిందూ దేవతలతో పోల్చి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ప్రచారం పూర్తి అవాస్తవమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశం "హిందూ ధర్మంలో దేవతల పట్ల విభిన్న రూపాల్లో భక్తి ఉన్నట్లే, రాజకీయ పార్టీలో ఉన్న నాయకుల అభిప్రాయాలు కూడా వేర్వేరుగా ఉండొచ్చు" అనేదే తప్ప మతం, దేవతలు, హిందూ సంప్రదాయాలపై ఎలాంటి అపమానం చేయలేదని వజ్రేష్ యాదవ్ పునఃస్పష్టం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా బీజేపీ నాయకులు కావాలనే ఈ అంశాన్ని వక్రీకరించి ప్రచారం చేయడం బాధాకరమని తెలిపారు. తద్వారా ప్రజల్లో భిన్నాభిప్రాయాలు, మతవిద్వేషం రేకెత్తించే ప్రయత్నాలు బీజేపీకి సహజసిద్ధ రాజకీయాలు మాత్రమేనని, అభివృద్ధిపై మాట్లాడే బదులుగా మతపరమైన వివాదాలు రేపే సంస్కృతి ఆ పార్టీ లక్షణమైపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి హిందూ ఆలయాలను తరచుగా దర్శించడం అందరికీ తెలిసిన విషయం, అలాంటి నాయకుడిపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు నమ్మశక్యం కానివని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కీలకమైన అంశాలు పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ బీజేపీ ఎంపీలు వాటిపై మాట్లాడిన సందర్భమే లేదని, రాష్ట్రానికి ఉపయోగపడే ప్రాజెక్టులపై కేంద్రము ముందు ఒత్తిడి తెచ్చే విషయంలో కూడా బీజేపీ నాయకత్వం పూర్తిగా విఫలమైందని వజ్రేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. మతపరమైన వివాదాలు రెచ్చగొట్టడం కాకుండా తెలంగాణ అభివృద్ధిలో నిజాయితీగా పాల్గొనాలని బీజేపీకి ఆయన సూచించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ డిసెంబర్ 03 (జనంసాక్షి) :** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ గారు,ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లోసౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ,రమణయ్య ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు ,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ధర్నాకు తరలిన మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

**బోడుప్పల్-జనంసాక్షి :** మాసబ్ ట్యాంకులోని సమాచార కార్యాలయం వద్ద బుధవారం జరిగిన జర్నలిస్టుల ధర్నాకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు తరలివెళ్లారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్ నేతృత్వంలో పలువురు జర్నలిస్టులు ధర్నాలో పాల్గొ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పట్ల అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వడ్డెమాను సుందర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కొశాధికారి మరాటి మల్లేశ్.ముఖ్యసలహాదారు కల్వూరి ఎల్లయ్య, సీనియర్ నేత ననుబోతు రాము యాదవ్,ఉపా ధ్యక్షులుచింత రమేశ్, సంయుక్త కార్యద చిన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

# సీయం హిందూ దేవుళ్లను అవమానించిన వ్యాఖ్యలపై అల్వాల్ బీజేపీ ఆగ్రహం



**అల్వాల్, డిసెంబర్ 3 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై అల్వాల్ బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కనజిగూడలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకారులు అక్కడే నిరసన తెలిపారు. సీయం హిందూ ధర్మాన్ని అవమానించడం బాధాకరం. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, మహేందర్ రెడ్డి, మురళి, బన్సల్, గోపి, సుజాత, మొ.య్యి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన



**ఓయూ డిసెంబర్ 03 ( జనం సాక్షి ):** ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన చేపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పి మోసం చేసిందని ఉద్యోగులు ఆరోపించారు. ఈనెల 7వ తేదీన యూనివర్సిటీకి రానున్న సీఎం రేవంత్ రెడ్డి తమ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజాదరణ పొందిన తారలు, దర్శకులు-25ను ప్రకటించిన ఐఎండిబి

**ఖైరతాబాద్, డిసెంబర్ 03 (జనం సాక్షి) :** సినిమాలు, టీవీ షోలు, సెలబ్రిటీల సమాచారానికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన, ప్రామాణికమైన వేదిక ఐఎండిబి-2025 సంవత్సరానికి గాను అత్యంత ప్రజాదరణ పొంది న భారతీయ తారలు, దర్శకుల జాబితాను బుధ వారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఐఎండిబి ఇండియా హెడ్ యామిని పటోడియా మాట్లాడు తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 కోట్లకు పైగా నెల వారీ సందర్శకుల 'పేజీ వీక్షణల' ఆధారంగా ఈ జా బితాను రూపొందించారు. ఐఎండిబి-25 అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ తారల జాబితాలో అహాన్ పాండే, అనీత్ పడ్డా, ఆమిర్ ఖాన్, ఇషాన్ ఖట్టర్, లక్ష్య, రష్మిక మందన్నా, కల్యాణి ప్రియదర్శ న్, త్రిప్తి డిమ్రి, రుక్మిణి వసంత్, రిషబ్ శెట్టి ఉన్నారు . ఐఎండిబి-25లో అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ దర్శకుల జాబితాలో మోహిత్ సూరి, ఆర్యన్ ఖాన్, లోకేశ్ కనగరాజ్, అనురాగ్ కశ్యప్, పృథ్వీరాజ్ సుకుమారన్, ఆర్.ఎస్.ప్రసన్న, అనురా గ్ బసు, డోమినిక్ అరుణ్, లక్ష్మణ్ ఉటేకర్, నీరజ్ ఘేవాన్ ఉన్నారు.

# దివ్యాంగుల దినోత్సవం



**మర్పల్లి డిసెంబర్ 03 (జనం సాక్షి) :** దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మర్పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల యందు దివ్యాంగుల పిల్లలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి కె. అంజిలయ్య విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ ఎఫ్ ఉమాదేవి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మణ్, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెముక దివ్యాంగుడు సాటి వెన్నెముక బాధితుడికి అందించిన సహాయం




**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 03:** హమాలీ కూలీ చేస్తూ జీవనాన్ని సాగిస్తూ రోజులు గడుపే కడవేర్గు గ్రామం పేద కుటుంబానికి చెందిన జంగస్వామి గత 12 ఏళ్ల క్రింద బిల్డింగ్ మీద నుండి కిందపడి వెన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడు. స్వామి కి వీల్ చైర్ లేక ఇంట్లో నుండి బయటికి వెళ్లలేక ఇంట్లోనే కుమిలి పోతుండడంతో, విషయాన్ని తెలుసుకున్న వెన్నెముక బాధితుడు (స్పైనల్ కార్డ్ ఇంజురిన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) సంఘం సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి అనిల్ వెంటనే గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుతో మాట్లాడి జంగ స్వామికి ఫోర్ జా వీల్ చైర్ ను అందించి మానవత్వాన్ని చాటుకుని వీల్ చైర్ లేని లోటును తీర్చాడు. అనంతరం కుటుంబ సభ్యులు గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుకు,తుమ్మలపల్లి అనిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మదలగడ్డ సర్పంచిగా రాంచందర్ ఏకగ్రీవం



**మహమ్మదాబాద్ డిసెంబర్ 3 జనంసాక్షి :** మహమ్మదాబాద్ మండల పరిధిలో ఆముదల గడ్డతండా గ్రామపంచాయతీ సర్పంచిగా నేనా వత్ రామచందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన తండాను చేయాలని కోరికతో ప్రజల్లోకి వచ్చాను అన్నారు.చిన్న వయసులో నన్ను ఆముదలగడ్డ తండా సర్పంచిగా ఏకగ్రీవం ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.తండకు అభివృద్ధి చేసే అవకాశం నాకు కల్పించారు. తండాను అభివృద్ధి చేసి తండావాసులకు.తోడుగా ఉంటానని తెలిపారు.

# రాంపల్లి 2బిహెచ్‌కే కాలనీలో కొత్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధి నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి 2బిహెచ్కే కాలనీలో పేద మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త, జిల్లా విద్యాధికారిణి ఐ విజయకుమారితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు, ఈ కాలనీలోని 52 బ్లాక్ల కుటుంబాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో విద్యా హక్కు చట్టం-2009 నిబంధనల ప్రకారం ఈ పాఠశాల ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, స్థానిక షాపింగ్ కాంప్లెక్స్‌లో కేటాయించిన మూడు హాల్స్‌లో శ్రీనివాస్ ఎస్జీటీ ఆధ్వర్యంలో మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకు ముప్పై మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభమైందని పేర్కొన్నారు, త్వరలోనే సిఎస్ఐఆర్ దాతల సహకారంతో ఇక్కడే కొత్త పాఠశాల భవనం నిర్మాణం చేపడతామని రాధికా గుప్త వెల్లడించారు, బడి%-%గుడి అభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరూ కలిసి పనిచేయాలని, ఈ పాఠశాలే పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తుకు దారితీసే నాణ్యమైన విద్యా కేంద్రంగా మారుతుందని ఆమె అన్నారు, కాలనీలోని తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు, ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కీసర మండల విద్యాధికారి జమదగ్ని, కీసర-చీర్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, రవీందర్, కాలనీ బ్లాక్ చైర్‌పర్సన్లు, జిల్లా ఏఎస్ఓ అయ్యన్న పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చేర్యాల సంక్షేమ గురుకుల విద్యార్థులు



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 03:** సిద్దిపేట జిల్లాలో జరిగిన పీఎం శ్రీ జిల్లా స్థాయి ఆటల పోటీలలో స్థానిక చేర్యాల సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందడంతో పాటు టీం మొత్తం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి, పిటి సురేష్, రేణుక, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి మాట్లాడుతూ త్వరలో జరగబోయే రాష్ట్ర ఈ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక అవ్వడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రస్థాయిలో ఉత్తం ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు.

# జవహర్‌నగర్‌లోఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగులకు సహాయక పరికరాలు, దుప్పట్లు అందజేసిన సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్



**జవహర్ నగర్,డిసెంబర్ 3: (జనంసాక్షి )** మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, శేఖర చారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు చంక కర్రలు, దుప్పట్లు అందజేసి సన్మానించారు. అనంతరం మాట్లాడిన రేగళ్ల సతీష్ రెడ్డి, అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని దివ్యాంగులకు సూచించారు. నేటి పరిస్థితుల్లో దివ్యాంగులు అన్ని రంగాలలో ప్రతిభ చాటుతున్నారని అభినందించారు. దివ్యాంగుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ తమ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మేతరి రాము, డప్పు శీను, రమేష్, సమ్మయ్య, గణేష్, సోను, అలాగే సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్‌కు చెందిన స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి, మాధవరెడ్డి మరియు స్థానిక దివ్యాంగులు పాల్గొన్నారు.